

పెండ్లి ముందు, తర్వాత!
వ్యక్తిగత గుప్తరోగములకు, శాస్త్రీయమైన చికిత్స, జీవితంలో ఆరోగ్యమునకు, యవ్వనమునకు ఉత్తమ చికిత్స చేయబడును.
భారత ప్రఖ్యాత సెక్సు స్పెషలిస్టు
**Dr. RAI (GOVT. REGD)**
ఉ॥ 8-00 TO 1-00 వరకు సా॥ 4-00 TO 9-30 వరకు
* ఆదివారం సెలవు లేదు.
**రాయ్ మెడికల్ హాల్**
ESTD (1950)
మనోహర్ టాకీస్ వద్ద, సెయింట్ మేరీస్ రోడ్,
సికింద్రాబాద్-3
PHONE: 76795

## రు. 100 ఆదా చేయండి



10 రోజులు ట్రైల్ ఉచితం-భారత దేశంలో ప్రప్రథమం

అత్యంత సుందరమైన సరికొత్త టు-ఇన్-వన్ టైపు 2 బ్యాండ్ ట్రాన్సిస్టర్ ప్రత్యేక ఎల్. ఇ.డి. & ఎ/సి సాకెట్లతో సహా రూ. 280/- విలువైనది. అన్ని పన్నులతో చేరి రు. 180 మాత్రమే. లైసెన్సు అవసరంలేదు. వి.పి.పి. ద్వారా ప్రతిగ్రామం పట్టణానికి పంపబడుతుంది. రెండేండ్ల గ్యారంటీ. విరామ సమయమునందు నెలకు రు. 500 నుండి 1000 వరకు సంపాదించుటకు స్కీము కూడ గలదు. ఇంకను రు. 20,000 విలువగల బహుమతులు పొందండి

మీ అడ్రసు ఇంగ్లీషు లేదా హిందీలో వ్రాయండి. నేడే టూ ఆర్డరు పంపండి.

**MAHARAJA ELECTRONICS (W.A.P.)**
D.49. Arjun nagar, S.J Enclave New Delhi.29.

## ఉదయతార ఫైనాన్సియర్స్

*7-74, పటమట, విజయవాడ-520006.*

అకర్షణీయమైన వడ్డీరేట్లపై ఫిక్స్‌డ్ డిపాజిట్లు స్వీకరించబడును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 6 నెలలకు | — 11 శాతము | | 36 నెలలకు | — 17 శాతము |
| 9 నెలలకు | — 13 శాతము | | 48 నెలలకు | — 18 శాతము |
| 12 నెలలకు | — 15 శాతము | | 60 నెలలకు | — 19 శాతము |
| 24 నెలలకు | — 16 శాతము | | | |

వడ్డీ ఇవ్వబడును.

డిపాజిట్లకై అంగీకరించబడు కనీస మొత్తము రు. 500/-. రు. 5000/-లకు ఆ పైబడిన మొత్తములకు వడ్డీ నెలవారీ/3 నెలలకు/6 నెలలకు/సంవత్సరమునకు చెల్లించబడును. రు. 5000/- లు లోపు మొత్తమునకు 6 నెలలకు వడ్డీ చెల్లించబడును. మైనర్స్, సాంఘిక సేవాసంస్థల డిపాజిట్లపై ½ శాతము వడ్డీ ఎక్కువ ఇవ్వబడును.

31-3-1983లోగా చేసిన డిపాజిట్లపై ½ శాతము వడ్డీ ఎక్కువ ఇవ్వబడును.

## తెగిన పేగు

[10వ పేజీ తరువాయి]

కొద్దిభాగాన్ని డాబా చేయించిన వైనం చెప్పేడాయన. ఆయన గూడా తన చిన్నతనంలో ఒక అక్కగార్ని ఎవరికో ఆ మ్మే సే ర ని వాళ్ళూ వీళ్ళూ చెప్పిన ముచ్చట గుర్తు కొచ్చింది. ఆమెలో పోలికలు గుడా లీలగా అగుపడ్డాయి.

'అమ్మా నాన్నా...'అడిగిందావిడ-

వాళ్ళు పోయి చాలా కాలం ఐందన్నా డయన. నలుగు రక్కలూ, ఇద్దరన్నలూ గుడా కాలంచేసినట్లు చెప్పి ఒక తమ్ముడు మాత్రం వేరే చోట వుద్యోగం చేస్తున్నట్లు చెప్పేడు.

ఆమెకే డెబ్బైయ్యేళ్ళు. తనపై వాళ్ళింకా వుంటున్నార్న భ్రమలో వుండి అడిగింది పాపం. ఇంత మంది పోయారని తెలిసి ఏడుపొచ్చేసింది ఆమెకు. అలా ఏడుస్తూనే ఇల్లంతా కలయతిరిగింది. ఎక్కడెక్కడో దేనికోసమో తడిమింది. తన పిచ్చిగానీ అరవైయ్యేళ్ళ కితం వస్తువులు ఇంకా అక్కడే వుంటాయా? ఒక గదిలో మాత్రం నేలకి అడుగు ఎత్తున గోడలో ఒక చిన్న కానా కనబడింది. అది కనబడగానే దాన్ని తడిమి చూస్కుంటూ చతికలబడిపోయి భోరుమనేడవసాగింది.

చిన్నప్పుడు తనా గూట్లో బొమ్మలు పెట్టి ఆడుకునేదిట! అది మాత్రం బాగా గుర్తుంది. ఓ సారి ఆ గూట్లో దీపం పెడ్తుంటే చేయి కాలింది ఆ మచ్చ ఇప్పటికీ వుంది. ఆ మచ్చ చూస్కుంటూ, ఆ రోజుల్ని తల్చుకుంటూ అందరాడపిల్లలానే తనుగూడా పుట్టినచోటే మెట్టి-గిట్టే భాగ్యానికి నోచుకుంటే పరాయి పంచన అనామకంగా బతుకు వెళ్ళదీయాల్సిన అవసరం వుండేది కాదుగదా? స్వంత ఇంటిలోనే ఋజువులూ, సాక్ష్యాలూ నిరూపించుకోవాల్సిన దుఃస్థితి కలిగేదికాదు గదా? 'నా అన్న' ప్రతివారికి దూరమై మనసులో ఇంత ఏకాకిగా బతకవలసి వచ్చేది కాదుగదా? అని పొగిలి పొగిలి కుమిలి కుమిలి ఏడ్చింది. పచ్చనైన జీవిత విధానానికే ఓ పద్ధతి లేదు. గర్భ దరిద్రుడి కడుపున పుడితే ఎండుటాకులా కొట్టుకుపోడమే సాంఘిక నీతి ఏమో!

కుగ్రామమామె.

